GHMC hmda TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును.
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
# క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
సోమవారం 13-1-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్





# శంకర్పల్లి పట్టణంలో రూ.285 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- నగరాభివృద్ధి నిధులతో పలు కీలక పనులకు శ్రీకారం
- ముఖ్య అతిథులుగా మంత్రి, ఎమ్మెల్యేలు
- ప్రజల జీవన ప్రమాణాల పెంపే లక్ష్యం
- ప్రజాప్రతినిధులు, అధికారులు విస్తృతంగా హాజరు
- పనులు వేగంగా పూర్తి చేయాలని కమిషనర్ ఆదేశాలు

2లో

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి**

పురపాలక సంఘం శంకర్పల్లి పరిధిలో సోమవారం పట్టణాభివృద్ధికి సంబంధించిన వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టణ పరిధిలో నగరాభివృద్ధి నిధులు రూ.285 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న పనులకు ఈ శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రోడ్డు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, చేవెళ్ల నియోజకవర్గ శాసనసభ్యుడు కాలే యాదయ్య, తాండూరు నియోజకవర్గ శాసనసభ్యుడు మనోహర్ రెడ్డి హాజరయ్యారు. అలాగే రంగారెడ్డి జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ ఏ. మధుసూదన్ రెడ్డి, ఆర్డీఓ వెంకట్ రెడ్డి కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద స్ఫూర్తిగా యువత ముందుకు సాగాలి



**నూతనకల్(క్రైమ్ మిర్రర్) :** స్వామి వివేకానంద జయంతిని మండల కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, ఎంపీడీఓ సునీత, తహసిల్దార్ శ్రీనివాస రావు, ఎస్సై నాగరాజు, సర్పంచ్ మల్లికార్జున్ పాల్గొని వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వివేకానంద ఆదర్శాలను అలవర్చుకుని, సామాజిక బాధ్యతతో ముందుకు సాగుతూ ఉత్తమ సమాజ నిర్మాణానికి యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువతలో ఆత్మవిశ్వాసం, ధైర్యం, సేవాభావం పెంపొందించడంలో స్వామి వివేకానంద బోధనలు నేటికీ మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు. దేశ భవిష్యత్తును నిర్మించే యువతకు ఆయన ఆలోచనలు నిరంతర ప్రేరణగా ఉంటాయని పేర్కొంటూ, స్వామి వివేకానంద గారి జీవితం, వారి సందేశాలు నేటి సమాజానికి అత్యంత అవసరమని తెలిపారు. స్వామి వివేకానంద ఉన్నత ఆలోచనలను కేవలం స్మరించడమే కాకుండా, వాటిని మన దైనందిన జీవితాల్లో ఆచరణలో పెట్టినప్పుడే వారికి మనం అర్పించే నిజమైన నివాళి అవుతుందని తెలిపారు.

## రామగుండం పోలీస్ కమిషనరేట్
## రామగుండం కమిషనరేట్‌లో పేకాట, కోడిపందాలపై పటిష్ట నిఘా



అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు : పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

10లో

# నేటి యువతకు వివేకానందుని జీవితం ఆదర్శం



**స్వామి వివేకానంద జయంతి ఆర్గనైజింగ్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు**

**క్రైమ్ మిర్రర్, నేరేడుచర్ల :** వివేకానందుడు యువతను మేల్కొల్పి సన్మార్గంలో నడిపించిన మహనీయుడని ఆయన బోధనలతో జాతీయ సమైక్యత, మత సామరస్యాన్ని పెంపొందించారని నేరేడుచర్ల స్వామి వివేకానంద జయంతి ఆర్గనైజింగ్ కమిటీ సరికొప్పుల నాగేశ్వరరావు, దేవిరెడ్డి నాగిరెడ్డి, యారవ సురేష్, జింకల భాస్కర్ లు అన్నారు. స్వామి వివేకానంద జయంతి ఆర్గనైజింగ్ కమిటీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 164 వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా నేరేడుచర్ల ఎస్.ఐ రవిందర్ నాయక్ విచేసి చిత్రపటానికి పూలమాల వేసి ప్రారంభించటం జరిగింది ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా స్వామి వివేకానందని ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాలను ముందుకు తీసుకువెళ్తూ, సమాజంలో అట్టడుగు వర్గాలకు చేయూత అందించాలని, యువత వారి ఎదుగుదలకు అడ్డుపడే విషయాలకు, ముఖ్యంగా మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వచ్చే సంవత్సరం వివేకానంద జయంతి కార్యక్రమంను ప్రత్యేక స్థలం, విగ్రహం ఏర్పాటు చేసుకొని అక్కడే చేసుకోవాలని,ఇందుకు రాజకీయాలకు అతీతంగా మద్దతిస్తామని అందరూ తెలియజేయగా, విగ్రహంకు అయ్యే ఖర్చును చెల్లిస్తానని సరికొప్పుల నాగేశ్వరరావు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ, మండలాల పెద్దలు, ప్రముఖులు, రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, ఉద్యోగులు , విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 12(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని, స్వామి వివేకానంద 164వ జయంతి పురస్కరించుకొని, విగ్రహానికి పూలమాలలు వేసి, పండ్లు పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రాపర్తి వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ.. నారాయణపురం లోని యువత, గంజాయి, డ్రగ్స్, మద్యం, విపరీతంగా సేవించి, ఆన్ లైన్ గేమ్ ద్వారా విచ్చలవిడిగా ఆడటం వల్ల, వారి ఆరోగ్యంపై దుష్ప్రభావం చూపుతుంది. తక్షణమే మద్యం మత్తు నుండి మన నారాయణపురం గ్రామ యువతని కాపాడుకోవాలని కోరుకుంటున్నాను, అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సూరపల్లి వెంకటేశం, కార్యదర్శి గౌల్లూరి యాదగిరి సాగర్, మాజీ అధ్యక్షులు రాసాల యాదయ్య సాగర్, మాజీ ప్రధాన కార్యదర్శి వంగరి రఘు, యువ కేంద్ర సీనియర్ సభ్యులు గౌల్లూరి గణేష్ సాగర్, సూరపల్లి శివాజీ, సంగిశెట్టి లక్ష్మీనారాయణ, బల్లెం రామస్వామి,స్థానిక సర్పంచ్, ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి,అల్లం దేవి చెరువు సర్పంచ్,సుర్వి సౌజన్య రాజు గౌడ్, చిమిరియాల సర్పంచ్,ఉప్పల రమేష్ గౌడ్,గుజ్జ గ్రామ ఉప సర్పంచ్ వెలిజాల శ్రీను, సర్వేల్ మాజీ ఉపసర్పంచ్, బూస శ్రీను, నందగిరి జగత్ కుమార్ గౌడ్, బిజెపి జిల్లా నాయకులు, దాసోజు వెంకటాచారి,సుర్వి కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తిని జిల్లా చేస్తే ఈసారి మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయం

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్వకుర్తి ని జిల్లాగా ప్రకటించి పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవాలని జాతీయ బీసీ కమీషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో స్థానిక నాయకులతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. అంతకు ముందు వివేకానంద జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రపంచవ్యాప్తంగా భారత గౌరవాన్ని నిలబెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందని కొనియాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కల్వకుర్తి , ఆమనగల్లు, వెల్దండ, మాడుగుల,కడ్తాల్, తలకొండపల్లి, కేశంపేట,మిడ్జిల్, ఊరుకొండ, వంగూరు, చారకొండ, డిండి, కొత్తగా ఇర్విన్, గట్టిప్పల్లపల్లి, రఘుపతిపేట, వెల్జాల, ముద్విన్ మండలాలను ఏర్పాటు చేసి, అచ్చంపేట నియోజకవర్గాన్ని కలుపుతూ కల్వకుర్తి జిల్లాను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ప్రాంత వాసి ఎనుమల రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నందున కల్వకుర్తి ప్రాంత ప్రజల చిరకాల కోరిక అయినటువంటి కల్వకుర్తి జిల్లాను దివంగత ఉత్తమ పార్లమెంటేరియన్ సూదిని జైపాల్ రెడ్డి లేదా పుట్టపాగ మహేంద్ర నాథ్ పేర్లతో జిల్లాను ఏర్పాటు చేయాలని జిల్లాగా ఏర్పడితే కల్వకుర్తికి మెడికల్ కళాశాల వస్తుందని ఆకళాశాలకు దివంగత యద్మ కిష్టారెడ్డి పేరు పెట్టాలని చెప్పారు.

# శంకర్పల్లి పట్టణంలో రూ.285 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పట్టణాలు, గ్రామాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. శంకర్పల్లి పట్టణంలో మౌలిక వసతుల కల్పనకు నగరాభివృద్ధి నిధుల ద్వారా చేపడుతున్న పనులు ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరుస్తాయని పేర్కొన్నారు. రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, ఇతర ప్రజాప్రయోజన పనులను నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ, శంకర్పల్లి పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తున్నారని అన్నారు. మౌలిక వసతుల అభివృద్ధితో పాటు ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని చెప్పారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కూడా అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శంకర్పల్లి పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ కాశెట్టి చంద్రమోహన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాల్గొన్నారు. అలాగే పట్టణ మాజీ చైర్పర్సన్, మాజీ వైస్ చైర్మన్, మాజీ కౌన్సిల్ సభ్యులు కూడా హాజరయ్యారు. మున్సిపల్ పరిపాలన తరఫున మున్సిపల్ కమిషనర్ ఏ. యోగేష్, మున్సిపల్ ఇంజనీర్ నరేష్, మేనేజర్ అంజన్ కుమార్తో పాటు మున్సిపల్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అభివృద్ధి పనులు నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు.

# క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో గ్రామస్థాయి క్రికెట్,వాలీబాల్,చెస్, క్యారం క్రీడలను సోమవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. యువత చెడు వ్యసనాలకు ప్రభావితం కాకుండా క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెముడాల అనిత నర్సింగ్,ఉప సర్పంచ్ బూడిద నాగరాజు,వార్డు మెంబర్లు,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఉక్కుర్తి స్వామి, వెల్వర్తి యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కూచిమల్ల సుధాకర్,గౌరవ సలహాదారులు బొడ్డు వెంకటరమణారెడ్డి, ఉక్కుర్తి లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగిళ్ల యాదగిరి, మల్లం నరేష్, దాసబోయిన వెంకట్, ప్రధాన కార్యదర్శులు బుంగమట్ల కృష్ణ, కూచిమల్ల నాగేష్, బోదాసు రాజు, కార్యదర్శులు బద్దుల ప్రశాంత్,ఎడవల్లి అనిల్,మల్లం మహేష్, కోశాధికారి మల్లం సాయి,క్రీడల కార్యదర్శి ఎడవల్లి వెంకటేష్,గ్రామ పెద్దలు,యూత్ అసోసియేషన్ సభ్యులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# యువకులు క్రీడలలో రాణించాలి: బిజెపి జిల్లా నాయకుడు కోర్ర నరేందర్ నాయక్

- సంస్థాన్ మండల యువకులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా: కోర్ర నరేందర్ నాయక్
- యువకులు క్రీడలలో నైపుణ్యత సాధించాలి; బిజెపి జిల్లా నాయకుడు కోర్ర నరేందర్ నాయక్

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 12(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలానికి చెందిన గుజ్జ గ్రామ క్రికెట్ జట్టుకి , వావిళ్ళపల్లి గ్రామ టీమ్ కు బిజెపి జిల్లా నాయకుడు కొర్ర నరేందర్ నాయక్ టీ షర్ట్స్ స్పాన్సర్ చేయడం జరిగింది, యువకులు క్రీడలలో ఉత్తమ నైపుణ్యం ప్రదర్శించాలనే లక్ష్యం తో చిల్లాపురంలోని కొర్రతండలో వాలీబాల్, కబడ్డీ టోర్నమెంట్ కూడా నిర్వహిస్తున్నానని తెలిపారు,యువత చెడు దారి పట్టకుండా అన్ని రంగాలలో ముందుకు వెళ్లాలని ఆటగాళ్లకు సూచించారు, వివేకానంద స్ఫూర్తితో యువకులు, జ్ఞానవంతులుగా ఉండాలన్నారు, సంస్థాన్ నారాయణపురం మండలంలోని యువకుల ఉన్నతికి నా వంతుగా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని కోర్ర నరేందర్ తెలియజేశారు, ఈ కార్యక్రమంలో వాయిలపల్లి మాజీ ఎంపిటిసి ఆత్మారి రాములు,ఎలిజాల శ్రీను, చాడ శ్రీను, పగిళ్ల శ్రీకాంత్, కొర్ర శంకర్,సురేందర్, కరంటోత్ రమేష్,శోభన్, పరమేశ్ పాల్గొన్నారు,



# కూరెళ్ళలో జాతీయ యువజన దినోత్సవం

**క్రైమ్ మిర్రర్ ఆత్మకూరు(ఎం)జనవరి 12:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ళ గ్రామంలో జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి జయంతి ఉత్సవాలని ఘనంగా నిర్వహించారు.అనంతరం గ్రామ సర్పంచ్ గడ్డం ముత్తమ్మ,ఉప సర్పంచ్ అనుమంతుల రమేష్, తాజామాజీ సర్పంచ్ బాషబోయిన ఉప్పలయ్య యాదవ్,గడ్డం అశోకు మాట్లాడుతూ గ్రామ యువతకి వివేకానందుని ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని అన్ని రంగాలలో యువత రాణించాలని చెడు సావాసాలు వదిలి బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలి అని తెలియజేయడం జరిగింది మ.ఈ కార్యక్రమంలో బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు బోయిన మత్స్యగిరి, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుకల స్వామి,సుదగాని శ్రీహరి, ఉప్పల మచ్చగిరి,కందుల సంతోష్,కప్పల బాలరాజు, ఎరుకల సోమయ్య,బోయిని నాగరాజు,కన్నబోయిన శంకరయ్య,ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, గ్రామపంచాయతీ కరోబార్ సుధాగాని రమేష్,అంగన్వాడి టీచర్ మంగతాయారు, యువకులు వేల్పుల శ్రీశైలం, మారుపాక ఐలయ్య,కప్పల సంపత్,యువత పాల్గొన్నారు.



# ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన విద్యుత్ ఉద్యోగులు

**చౌటుప్పల్.జనవరి 12. క్రైమ్ మిర్రర్ :** సోమవారం చౌటుప్పల్ విద్యుత్ డి.ఈ డిఎస్ మల్లికార్జున్, ఏఈ సతీష్ ల ఆధ్వర్యంలో విద్యుత్ ఉద్యోగులు తెలంగాణ రైసింగ్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. గృహజ్యోతి ఇంటింటికి ఉచితంగా 200 యూనిట్లు విద్యుత్ ఇస్తున్నట్లు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రజలకు ఇచ్చిన సందేశాన్ని సంక్రాంతి శుభాకాంక్షల లేఖ ద్వారా తెలిపారు. ఉద్యోగులు ఆ లేఖలను ప్రతి ఇంటికి ఇచ్చుకుంటూ గృహ జ్యోతి ప్రయోజనాన్ని ప్రజలకు వివరించారు.చౌటుప్పల్ మండలంలో సుమారు 15,600 కుటుంబాలు గృహజ్యోతి లబ్ది పొందుతున్నారని అలాగే 5600 మంది వ్యవసాయ వినియోగదారులు లబ్ధి పొందుతున్నారని చౌటుప్పల్ విద్యుత డి ఈ డి ఎస్ మల్లికార్జున్, ఏ ఈ సతీష్ లు తెలిపారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ విద్యుత్ ఏ ఈ సతీష్, లైన్మెన్ తిరుమలయ్య, మీర్జా షకీల్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# అదా మరిస్తే అంతే... గుంత పూడ్చడం మరిచారు చూసుకో..!

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండల కేంద్రంలోని చండూరు రోడ్డులోని కెనరా బ్యాంక్ దగ్గర మిషన్ భగీరథ పైప్ లైన్ లీక్ అవడంతో ..గుంత తీసి పైప్ లైన్ మరమత్తులు చేశారు కానీ గుంత పూడ్చడం యాది మరిచారు..దీనితో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు..సంబంధిత అధికారులు ప్రమాదకరంగా వున్న గుంతను వెంటనే పూడ్చేయాలని ప్రజలు కోరుతున్నారు..





## శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ యువజన దినోత్సవం



**క్రైమ్ మిర్రర్ ఆత్మకూరు(ఎం)జనవరి 12:** భారతీయ యువతకు స్ఫూర్తి ప్రదాత శ్రీస్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని జాతీయ యువజన దినోత్సవాన్ని మండల కేంద్రంలో శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు.ఈ కార్యక్రమంలో యువజన మండలి అధ్యక్షులు మజ్జిగ నరేశ్, ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్, యాస ఇంద్రారెడ్డి,వార్డ్ సభ్యులు కొంగరి పుష్పలత--పరశురాములు, తవిటి శైలజ రాజు,రంగ సంధ్యారాణి--శ్రీనివాస్,బూడిద శేఖర్,ఎలగందుల సైదులు, కూరెళ్ల అనిల్,గట్టు విశాల్, రాగటి మచ్చగిరి,యువజన మండలి సభ్యులు కోరే అయ్యాలం,కోరే కుమార్,మజ్జిగ రాంబాబు,ఉగ్గె నరేష్, బండ శివాజీ,మల్ల క్రాంతి, పంజాల వివేకానంద,కోరే మహేష్, లోడి మహేష్, మరాఠీ శివ,కోరే హరీష్, డబ్బేటి శివ,లోడి ప్రదీప్, మరాఠీ దుర్గరాజు, బుషిగంపల లోకేష్,తదితరులు పాల్గొన్నారు.

## పల్లె ప్రకృతి వనం పనులను పరిశీలించిన

- సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 12(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించి అందులో జరుగుతున్న పనులను పరిశీలించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ,మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, వార్డు మెంబర్ బల్లూరు శివ, చిలువేరు అంజయ్య, పున్నం యాదగిరి, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, రాస మల్ల వెంకటయ్య, బొమ్మరగొని రవి, మున్నూరు ప్రవీణ్, హర్షద్, సాధిక్ ఖురేషియా, టెక్నికల్ అసిస్టెంట్ సైదులు, ఫీల్డ్ అసిస్టెంట్ చిలువేరు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు(ఎం)గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం

**క్రైమ్ మిర్రర్ ఆత్మకూరు(ఎం) జనవరి 12:** జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఆత్మకూరు(ఎం) గ్రామ పంచాయతీలో స్వామి వివేకానంద 164వ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలదండ వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు గ్రామ ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్, కార్యదర్శి అంబోజు శేఖర్, అలాగే వార్డ్ మెంబర్లు బూడిద శేఖర్ గౌడ్, రాగటి మత్స్యగిరి, గట్టు విశాల్, ఎలగందుల సైదులు, కొంగరి పుష్ప, రంగా సంధ్యారాణి, తవిటి శైలజ, కూరెళ్ల అనిల్, గ్రామ కారోబార్ కూరెళ్ల కిష్టయ్య, సిబ్బంది కలవాల లక్ష్మయ్య, ఉగ్గే నరేష్,మజ్జిగ రాంబాబు, తవిటి రాజు,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





## ఉపాధి హామీ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించిన ఎంపిడిఓ రాములు నాయక్

**క్రైమ్ మిర్రర్ ఆత్మకూరు(ఎం) జనవరి 12:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం నందు ఇజిఎస్ సిబ్బందికి,పంచాయతీ కార్యదర్శులకి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో సోమవారం రోజున సమీక్షా సమావేశం నిర్వహించి రివ్యూ చేసిన ఎంపీడీఓ జె రాములు నాయక్,ఎంపిఓ ఎన్ శ్యామ్ కుమార్ గౌడ్,బి రమేష్ గౌడ్,ఈసీ ఎస్ శ్రీనివాస్ గౌడ్, టీఏలు ఏ మల్లేశం, డి శ్రీశైలం, డి నిర్మల, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ ఎఫ్ఏలు పాల్గొన్నారు.

## పుల్లాయిగూడెంలో స్వామి వివేకానంద జయంతి



**క్రైమ్ మిర్రర్ ఆత్మకూరు(ఎం)జనవరి 12:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పుల్లాయిగూడెం గ్రామంలో జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా స్వామి వివేకానంద ఫోటోకి పూలమాల వేసి జయంతి ఉత్సవాలను గ్రామ సర్పంచి నరాముల రామలింగయ్య గ్రామ యువకులు ఘనంగా నిర్వహించారు.గ్రామాలలో యువత స్వామి వివేకానంద ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని అన్ని రంగాలలో యువత ముందుండాలని చెడు అలవాట్లు చెడు పనులను వదిలి మంచి మార్గాన్ని ఎంచుకొని బంగారు భవిష్యత్తుని నిర్ణయించుకోవాలి అని జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యువకులు మాలి వేణు,తడిసిన పద్మారెడ్డి,సురిగెల మహేష్,బత్తిని మహేష్,నాగరాజు నరేష్, తదితర యువకులు పాల్గొన్నారు.ఎ

## సీసీ రోడ్డు శంకుస్థాపన

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలో సర్పంచ్ ఆవుల సుందర్ యాదవ్ గ్రామ అభివృద్ధిలో భాగంగా చిన్నగాపర్తిలో 10 వార్డ్ (మోర్సుగూడెం) సిసి రోడ్డు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బెల్లంకొండ లావణ్య రఘు, వార్డు సభ్యులు పల్లపు పరమేశ్వరి ప్రశాంత్, వలిగొండ కవిత సత్యనారాయణ, రొండి నర్సింహ్మ, దేశపాక మధు, మాజీ ఎంపీటీసీ ఉప్పరబోయిన అంజమ్మ స్వామి, ఉపరబోయిన సత్యనారాయణ రుద్రారపు శంకరయ్య,బీరం రత్నారెడ్డి మిర్యాల జగన్నాథం బెల్లంకొండ నరసింహ,పిశాటి సత్తిరెడ్డి, చప్పిడి చంద్రారెడ్డి నల్ల రాఘవరెడ్డి, యాదయ్య, లింగస్వామి అన్నెపు కార్తీక్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు



# వెస్ట్ మారేడుపల్లి జూనియర్ కళాశాల ఘటనపై కఠిన చర్యలు తీసుకోవాలి: టీపీఎస్ఎస్ డిమాండ్

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** వెస్ట్ మారేడుపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన విద్యార్థిని మృతి ఘటనపై బాధ్యులైన లెక్చరర్లపై ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఆడపిల్లల సమానత్వ సమాఖ్య కమిటీ (టి.ఏ.ఎస్.ఎస్) డిమాండ్ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం రేపిన ఈ ఘటనపై రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండల కేంద్రంలోని టీఏఎస్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కమిటీ సభ్యులు స్పష్టమైన, బాధ్యతాయుతమైన స్పందన కోరారు. ఏకమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ, పీరియడ్స్ కారణంగా కళాశాలకు ఆలస్యంగా వచ్చిన ఒక విద్యార్థిని పట్ల అక్కడి మహిళా లెక్చరర్లు అనుచితంగా, అమానుషంగా ప్రవర్తించారని ఆరోపించారు. ఈ వ్యవహారం విద్యార్థినిపై తీవ్ర మానసిక ఒత్తిడిని కలిగించి ఆమె మృతికి దారితీసిందని పేర్కొన్నారు. ఈ ఘటనకు నేరుగా కారణమైన లెక్చరర్లపై శాఖాపరమైన చర్యలతో పాటు క్రిమినల్ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే కళాశాల ప్రిన్సిపాల్ మరియు సంబంధిత ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం కూడా ఈ దుర్ఘటనకు కారణమని టీఏఎస్ఎస్ పేర్కొంది. విద్యార్థినిలకు అవసరమైన భద్రత, గౌరవం, మానసిక సహాయం అందించే వ్యవస్థలు ప్రభుత్వ విద్యాసంస్థల్లో బలహీనంగా ఉన్నాయని విమర్శించింది. ఇలాంటి ఘటనలు అనేక చోట్ల జరుగుతున్నా, చాలా సందర్భాల్లో అవి వెలుగులోకి రావడం లేదని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ఘటనపై ప్రభుత్వం సమగ్ర, స్వతంత్ర విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని, అలాగే విద్యాసంస్థల్లో లింగసమానత్వం, విద్యార్థి భద్రతపై స్పష్టమైన మార్గదర్శకాలు అమలు చేయాలని టీఏఎస్ఎస్ డిమాండ్ చేసింది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నివారణ చర్యలు తీసుకోవాలని కోరింది. ఈ విలేకరుల సమావేశంలో టీఏఎస్ఎస్ రాష్ట్ర కమిటీ నాయకులు మానస, శిరీష, జ్యోతి, కీర్తన, సబిత, హరిత, లక్ష్మి, అలేఖ్య, ఎంవీ ఫౌండేషన్ మండల ఇన్‌చార్జ్ నాగమణి, టీ. మంగా తదితరులు పాల్గొన్నారు.



# సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుందాం

**వాసవి ఇంటర్నేషనల్ వి 108 గవర్నర్ కల్మిచర్ల రమేష్**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి :** రోజురోజుకు సమాజంలో తగ్గిపోతున్న సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వి 108 గవర్నర్ కల్మిచర్ల రమేష్ కోరారు. సోమవారం సరదాల సంక్రాంతి సందర్భంగా వాసవి వనిత క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో రంగవల్లుల పోటీలు నిర్వహించారు. పోటీలకు పెద్ద ఎత్తున స్పందన లభించింది. ఈ సందర్భంగా వనిత క్లబ్ అధ్యక్షురాలు బాదం సాయి లక్ష్మి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడంతోపాటు సంక్రాంతి పండుగ ఔన్నత్యాన్ని ప్రజలకు తెలిసేందుకు పలు కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి వనిత క్లబ్ బహుమతులను అందజేశారు. ఈ ముగ్గుల పోటీలలో మొదటి స్థానం ప్రియాంక, రెండవ స్థానం సరిత, మూడవ స్థానం శిరీష సాధించారు. వీరితోపాటు ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతి కింద చీరను బహుకరించారు. మొదటి బహుమతిని క్లబ్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షుడు కల్వ హరికృష్ణ అందించగా రెండవ బహుమతిని గవర్నర్ కల్మిచర్ల రమేష్, మూడో బహుమతిని డిస్ట్రిక్ పిఆర్ఓ చిగుళ్లపల్లి శ్రీధర్, జోన్ చైర్మన్ బాదం రాఘవేందర్లు అందజేశారు. ముగ్గుల పోటీలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాదం హరీష్, గోవిందు సంతోష్, గోవిందు మౌనిక, స్రవంతి, రమాదేవి, నరసింహులు గుప్తా తదితరులతోపాటు మహిళలు యువతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# స్వామి వివేకానంద జీవితం యువతకు స్ఫూర్తిదాయకం

**కొయ్యలగూడెం గ్రామ సర్పంచ్ కైరంకొండ స్వప్న అశోక్**

భారతీయ తత్వవేత్త స్వామి వివేకానంద జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని కొయ్యలగూడెం గ్రామ సర్పంచ్ కైరం కొండ స్వప్న అశోక్ అన్నారు. సోమవారం స్వామి వివేకానంద జన్మదినం సందర్భంగా జాతీయ యువజన దినోత్సవంను పురస్కరించుకొని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందన్నారు.యువతీ యువకులు అన్ని రంగాలలో రాణిస్తూ ఆదర్శంగా నిలవాలన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కైరం కొండ అశోక్, మాజీ సర్పంచ్ గడ్డం నరసింహ, మాచర్ల కృష్ణ, జెల్లపండు రచ్చ ఉపేందర్, మదూరి నగేష్, పిల్లలమర్రి సుజాత, ఏల వరమ్మ, అమర్నాథ్, వెంకటేశం, గౌతమ్,నరేష్, స్వామి గౌడ్, శ్రీనివాస్, సైదులు, రాజు, సురేందర్, శ్రీరాములు, తుకారం, వినోద్,మల్లేశం పాల్గొన్నారు.



# అంతప్ప గూడలో ఘనంగా మైసమ్మ బోనాల ఉత్సవాలు

- అంతప్ప గూడా సర్పంచ్ మల్లగొని బిరయ్య యాదవ్

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్పల్లి మండలం అంతప్ప గూడ గ్రామంలో ఊరడమ్మ మైసమ్మ బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, సంప్రదాయ వైభవంతో ఘనంగా నిర్వహించారు. అంతప్ప గూడ సర్పంచ్ బీరయ్య యాదవ్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలందరూ ఐక్యంగా పాల్గొని ఈ పండుగను విజయవంతంగా జరుపుకున్నారు. గ్రామ దేవత అయిన ఊరడమ్మ మైసమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ, తరతరాలుగా కొనసాగుతున్న సంప్రదాయాలను గుర్తు చేసేలా ఉత్సవాలు సాగాయి. ఊరడమ్మ పండుగ తెలంగాణ గ్రామీణ సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుంది. ఈ పండుగలో భాగంగా మహిళలు రంగురంగుల వస్త్రాలు ధరించి, పసుపు, కుంకుమ, నిమ్మకాయలు, పూలతో అలంకరించిన బోనాలను తలపై పెట్టుకొని భక్తితో అమ్మవారికి సమర్పించారు. గ్రామ వీధులన్నీ డప్పు చప్పుళ్లతో, పోతరాజుల విన్యాసాలతో మార్మోగిపోయాయి. పూణకాలు చేస్తూ, అమ్మవారి నామస్మరణతో భక్తులు ఊరేగింపుగా గ్రామం ఇరువైపులా బోనాలను తీసుకువెళ్లడం విశేషంగా కనిపించింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, పిల్లలు సమానంగా పాల్గొని పండుగ ఉత్సాహాన్ని పంచుకున్నారు. సర్పంచ్, గ్రామ పెద్దలు ముందుండి పూజా కార్యక్రమాలను నిర్వహిస్తూ, గ్రామ ఐక్యతను చాటారు. ఉత్సవాల సందర్భంగా దేవాలయ పరిసరాలను శుభ్రంగా ఉంచడం, భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడం వంటి ఏర్పాట్లు



చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ బీరయ్య యాదవ్ మాట్లాడుతూ, అంతప్ప గూడ గ్రామ ప్రజలు చల్లగా, సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారి దీవెనలు ఎల్లప్పుడూ గ్రామంపై ఉండాలని ఆకాంక్షించారు. గ్రామంలో శాంతి, సమృద్ధి నెలకొనాలని నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నట్లు తెలిపారు. ఊరడమ్మ మైసమ్మ కటాక్షంతో గ్రామం అభివృద్ధి చెందాలని, ప్రజలందరికీ ఆరోగ్యం, ఐశ్వర్యం లభించాలని ప్రార్థించారు. మైసమ్మ బోనాల ఉత్సవం గ్రామ సంప్రదాయాలు, ఆచారాలను గుర్తు చేస్తూ సామాజిక ఐక్యతను మరింత బలపరిచింది. యువత ఈ సంప్రదాయాలలో భాగస్వాములు కావడం ద్వారా సంస్కృతి పరిరక్షణకు తోడ్పడుతున్నారు. తరతరాలుగా కొనసాగుతున్న ఈ పండుగను ఇంత ఘనంగా నిర్వహించడం గ్రామ ప్రజలకు గర్వకారణంగా మారింది.



## గృహ జ్యోతి కార్యక్రమంలో పాల్గొన్న

- సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 12(క్రైమ్ మిర్రర్):** సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సుమారుగా 1500 కుటుంబాలకు ఉచిత విద్యుత్ సౌకర్యం అందుతున్నందుకు సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఇంకనూ గృహ జ్యోతి పథకంలో భాగస్వాములు కానీ నిరుపేదలైనటువంటి లబ్ధిదారులను గుర్తించి త్వరలోనే వారికి న్యాయం చేస్తామని అన్నారు. ఇటువంటి సమస్య ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి న్యాయం చేసేంతవరకు కృషి చేస్తామని అన్నారు. గృహ జ్యోతి పథకం పేదల జీవితాల్లో వెలుగులు నింపిందని అన్నారు.. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు ఏడి,ఏఈ, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ముద్దంగుల నరసింహ, మాజీ సర్పంచ్ బానోతు కిషన్, వార్డ్ మెంబర్ బల్లూరి శివ, చిలుకూరు శీను, పున్నం యాదగిరి, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, బల్లూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు

## ఎంపిహెచ్డబ్ల్యూ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ టైలరింగ్ విద్యార్థులకు కుట్టు మిషను మెటీరియల్ అందచేత

- అందచేసిన రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి బాస్కర్



**క్రైమ్ మిర్రర్ ఆత్మకూరు(ఎం)మండలం జనవరి 12:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండల పెర్కిట్లోని దుర్గాబాయ్ మహిళా శిశు వికాస కేంద్రంలో ఎంపిహెచ్డబ్ల్యూ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ మరియు టైలరింగ్ విద్యార్థులకు కుట్టు మిషన్ మెటీరియల్ని అందజేసి ప్రాంగణ ఆవరణలో మొక్కలు నాటిన రాష్ట్ర మహిళా కార్పొరేషన్ ఛైర్పర్సన్ బండ్రు శోభారాణి బాస్కర్. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ కార్యాలయ మేనేజర్ విజయశ్రీ, పెర్కిట్ ప్రాంగణ అధికారి ఇంద్ర మరియు కార్యాలయ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్పంచు ఉప సర్పంచులను అభినందించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

**క్రైమ్ మిర్రర్ ఆత్మకూరు(ఎం)జనవరి 12:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ హైదరాబాద్ లోని ఆయన కార్యాలయంలో సోమవారం రోజున బొమ్మలరామారం మండలం, తిరుమలగిరి, మునిరాబాద్, సర్పంచులు చందర్ నాయక్, కుమార్ నాయక్,ఉప సర్పంచులను మరియు వార్డు మెంబర్లను అభినందించినారు.



# 'సంక్రాంతి శోభతో మెరిసిన "హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్."

- పల్లె వాతావరణం ఉట్టి పడేలా ఏర్పాట్లు
- సంప్రదాయ దుస్తులుతో ఉత్సాహంగా విద్యార్థులు
- అన్నదాత కళ్లలో ఆనందం నింపేది సంక్రాంతి... సీఈవో ప్రతాపరెడ్డి
- సాంప్రదాయ పద్ధతులతో పండుగ నిర్వహణ...
- పూర్వీకుల ఆచారాలను ప్రతి ఒక్కరూ గుర్తించాలి ... జీఎం రామ సుబ్బారెడ్డి
- భారతీయ ప్రాచీన సంప్రదాయాలను గౌరవించాలి ఏజీఎం శంకర్ శంకర్ నారాయణ




**అనంతపురం, జనవరి 12(క్రైమ్ మిర్రర్):** "పూర్వకాలంలో గ్రామీణ ప్రాంతాల్లో కొన్ని సామాజిక వర్గాలకు చెందిన వారు జాతకం సోది చెబుతామంటూ జీవనం సాగించేవారు. చంకలో ఒక బుట్ట చేతి లో చిన్న కర్ర పట్టుకొని ఇంటింటా తి రుగుతూ తమ వృత్తిని కొనసాగించడం అప్పటి గ్రామీణ జీవనంలో సాధారణ దృశ్యంగా ఉండేది. పండుగలు, శుభకార్యాల సందర్భాల్లో ఈ వృత్తికి ప్రత్యేక గుర్తింపు ఉండేది. కాలక్రమంలో సమాజం మారింది. విద్య విస్తరణ, శాస్త్రీయ ఆలోచనలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ప్రజల జీవితాల్లోకి రావడంతో జీవన విధానంలో స్పష్టమైన మార్పు చోటు చేసుకుంది. స్మార్ట్ ఫోన్లు, డిజిటల్ సమాచార వ్యవస్థలు అందుబాటులోకి రావడంతో ప్రజలు కొత్త దిశగా ఆలోచించడం ప్రారంభించారు. సంక్రాంతి ముందే సందడి వాతావరణం.. భోగి, సంక్రాంతి, కనుమ వంటి మూడు రోజుల పండుగతో అటు పల్లెలు, ఇటు పట్టణాలు ముస్తాబవుతుంటాయి.. ఇంటి ముందు గొబ్బెమ్మలు, గంగిరెద్దులు, భోగిమంటలు, నానమ్మ చేసిన పిండివంటలు ఇలా సంక్రాంతి పండుగ గురించి ఎంత చెప్పిన తక్కువే.. ఇలాంటి పండుగను ముందస్తుగా లోలూరు వద్ద హర్ష టయోటా నందు ఉన్న హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం పాఠశాల సీఈఓ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ....సంక్రాంతి విద్యార్థుల జీవితాల్లో సరికొత్త వెలుగులు విరజిమ్మాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు గాలిపటంలోని దారం వంటి వారని, తల్లిదండ్రులు లేని జీవితం తెగిన గాలిపటం వంటిదని వారి ఆశయాలకు అనుగుణంగా నడుచుకొని, మంచి విజయాలను సొంతం చేసుకొని తల్లిదండ్రులకు బహుమతిగా ఇవ్వాలని ఈ సందర్భంగా విద్యార్థులకు హితవు పలికారు. పాఠశాల విద్యార్థులను ఉద్దేశించి సంక్రాంతి పండుగలో ఎద్దులు ఏవిధంగా పరిగెడతాయో అదేవిధంగా చదువు విషయంలో విద్యార్థులు పరుగులు తీయాలని గాలిపటాలు ఎంత ఎత్తుకు ఎదుగుతుందో అంత ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షించారు. పాఠశాలలో జరిగే ప్రతి కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు పాఠశాల సీఈఓ ప్రతాపరెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా జీఎం రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ..భారతీయ ప్రాచీన సంప్రదాయాలను గౌరవించాలని, దేశ సంస్కృతికి అను గుణంగా నడుచుకోవాలనే పాఠశాలలో సంక్రాంతి సంబరాలు నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. పండుగల విశిష్ట తను ప్రతి ఒక్క విద్యార్థి చిన్నతనం నుంచి తెలుసుకోవాలని కోరారు సంక్రాంతి పండుగ విద్యార్థులు జీవితాల్లో వెలుగులు నింపాలని, విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ముందస్తుగా సంక్రాంతి పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏజీఎం శంకర్ నారాయణ మాట్లాడుతూ... సంక్రాంతి పండగ మన సాంప్రదాయానికి ప్రత్యేకంగా నిలిచిందని అలాంటి సంక్రాంతిని ముందస్తుగా మన పాఠశాలలో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు. సంస్కృతి, సాంప్రదాయాలను గుర్తు చేస్తూ పూర్వీకుల ఏర్పాటు చేసిన పండుగల ఆచారాలను మరువకుండా ప్రతి ఒక్కరు వాటిని గుర్తించుకోవాలన్నారు.రైతు మన దేశానికి వెన్నెముక లాంటి వాడని. ప్రతి ఒక్కరూ రైతులను గౌరవించాల్సిన బాధ్యత ఉందని వివరించారు. అలాగే పశువులను దేవునిగా భావించి పూజించే సంప్రదాయం వెనుక ఉన్న ఆధ్యాత్మికత, ప్రకృతి పట్ల మనకున్న గౌరవాన్ని పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పిల్లల ముఖాల్లో మెరిసిన చిరునవ్వులు, పండుగ ఉత్సాహంతో నిండిన వాతావరణం ఈ కార్యక్ర మానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సంప్రదాయాలు, సంస్కృతి, విలువలను విద్యార్థుల్లో నాటే దిశగా ఈ ముందస్తు సంక్రాంతి వేడుకలు ఆదర్శప్రాయంగా నిలిచాయి. పాఠశాల ప్రిన్సిపల్ ఉమా, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థుల,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆరోగ్య భద్రతకు ఏడాదికొకసారి వైద్య పరీక్షలు



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** జీహెచ్ఎంసీ పరిధిలోని బడంగ్ పేట్ డివిజన్ పరిధిలో గల గ్రీన్ రిచ్ కాలని కమ్యూనిటీ హాల్ లో చవాన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ప్రారంభించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ మాట్లాడుతూ ప్రస్తుత జీవన విధానంలో సంవత్సరానికి ఒకసారి అయిన ప్రతి ఒక్కరు వైద్య పరీక్షలు చేయించుకోవాలని, వాయు, నీటి కాలుష్యం దృష్ట్యా దయాబెటిస్, క్యాన్సర్ వంటి జబ్బులు వస్తున్నాయని కాబట్టి ముందస్తుగా గుర్తించి మొదటి స్థాయిలోనే వాటిని నియంత్రణ కోసం అవసరం అయిన చికిత్స తీసుకోవడంతో ప్రమాదాల బారిన పడకుండా ఉంటామని, అందరూ ప్రతి రోజు వీలైన మేరకు వ్యాయామం, క్రీడలు లాంటి ఆక్టివిటీస్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చవాన్ హాస్పిటల్ డైరెక్టర్లు డా. ఉదయ్ చవాన్, డా.వినయ్ చవాన్, కాలని అధ్యక్షుడు రమాకాంత్, మోహన్ కృష్ణ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కైతలాపూర్ లో ఘనంగా ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు

**కూకట్ పల్లి, జనవరి 12 (క్రైమ్ మిర్రర్) :** కైతలాపూర్ సేవాలాల్ కమ్యూనిటీ హాల్లో రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ జిట్టా రమ్యకృష్ణ, సునీల్ యాదవ్ ఆధ్వర్యంలో ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ జన్మదిన సందర్భంగా వసుంధర హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్, స్వామి వివేకానంద జయంతి, స్వర్గీయ పిజెఆర్ జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ టి పి సి సి వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్, జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జ్ రోషిని జష్వాల్, తెలంగాణ రాష్ట్రరాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి స్పోక్స్ పర్సన్ సత్యం శ్రీరంగం, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సతీష్ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రెటరీ చంద్రిక, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తుమ్ వేణు, కర్క పెంటయ్య, ప్రతాప రెడ్డి, తూము వినయ్, శేఖర్ గౌడ్, కృష్ణా రాజ్ పుత్, సేవాలాల్ తాండ అధ్యక్షులు శంకర్, కృష్ణ, కిషన్, భరత్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జిట్టా సుశీల్ కుమార్ యాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సలీం, కుకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రాబోయే రోజుల్లో మునుగోడుకు మంచి రోజులు వస్తున్నాయి : కుంభం శ్రీనివాస్ రెడ్డి

- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత
- డిసిసిబి మాజీ చైర్మెన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి



**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** సీఎం సహాయనిధి పేదలకు అండగా ఉంటుందని డిసిసిబి మాజీ చైర్మెన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు..సోమవారం ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాలనుసారం 90 మంది లబ్ధిదారులకు 24 52000 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు డిసిసిబి మాజీ చైర్మెన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, చండూరు మార్కెట్ కమిటీ చైర్మెన్ దోటి నారాయణ, మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు..ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజలకు ఇబ్బంది కలగకుండా సీఎం ఆర్ ఎఫ్ ఫైల్స్ కోసం ప్రత్యేక స్టాఫ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని,రాబోయే రోజుల్లో మునుగోడుకు మంచి రోజులు వస్తున్నాయని,త్వరలో రాజన్నకు మంత్రి పదవి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కరోనా కష్టకాలంలో కోట్ల రూపాయలతో అత్యవసర సరుకులు పంపిణీ చేసి నిరుపేదల ఆకలి తీర్చిన ఘనత మన ఎమ్మెల్యే ది అని గుర్తుకు తెచ్చారు. ప్రతి ఒక్కరు సీఎంఆర్ పై అవగాహన కల్పించాలని కోరారు..రెండో విడత ఇందిరమ్మ ఇల్లు రాబోతున్నాయని ఎవరు అధైర్య పడవద్దని ,ప్రతి ఒక్కరికి అండగా ఉంటామన్నారు. మండల అధ్యక్షులు బీమనపల్లి సైదులు ఆధ్వర్యములో నిర్వహించిన కార్యక్రమంలో...బూడిద లింగయ్య యాదవ్,వెదిరే మేఘారెడ్డి,పాలకూరి యాదయ్య,సర్పంచులు పాలకూరి రమాదేవి, కదిరే లింగయ్య,అద్దంకి రామలింగయ్య,వరికుప్పల విజయ్,పాపయ్య, జక్కల మహేష్, బొల్లం రమేష్,జీడిమడ్ల సైదులు,చీమల రాజు,ఏర్పుల మోహన్ బాబు,జాల వెంకన్న,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి,జక్కల శ్రీను,పంతంగి స్వామి,పందుల భాస్కర్,దండు లింగస్వామి,మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇందిరానగర్ రంగవల్లుల పోటీలలో యువతలు పాల్గొనడశీ అభినందనయం

- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**భువనగిరి, జనవరి 12(క్రైమ్ మిర్రర్):** భువనగిరి పట్టణ 23వ వార్డు ఇందిరానగర్ అరుంధతి యూత్ కమిటీ హాల్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా స్థానిక మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని మహిళలు వేసిన ముగ్గులు అన్నిటిని పరిశీలించి ప్రకృతి ప్రతిబింబించే విధంగా చూడచక్కగా ముగ్గులు వేశారని అభినందించడం జరిగింది. ఈసందర్భంగా మాట్లాడుతూ రైతులు ఆరుకాలం శ్రమించి పండించిన పంటను ఇంటికి దాన్యం తీసుకొని వచ్చి సంక్రాంతి పండుగ సందర్భంగా ఇంటి ముందట వేసిన ముగ్గులలో నవధాన్యాలు పండ్లు వేసి గొబ్బెమ్మలు పెట్టి పూజలు నిర్వహించడం మన ఆనవాయితీగా మన పెద్దలు మనకు అందించిన సంస్కృతులు సాంప్రదాయాలు పద్ధతులను భావితరాలకు తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఏకార్యక్రమం నిర్వహించిన మొట్టమొదటిగా మహిళలతోనే మహిళలకు లబ్ది చెందే విధంగా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ప్రతి ఇంటికి 200 ఉచిత యూనిట్ల విద్యుత్ 500 రూపాయలకే వంట ఇంటి గ్యాస్ సిలిండర్ మహిళలకు వడ్డీ లేని రుణాలు దసరా పండుగ సందర్భంగా నాణ్యత కలిగిన చీరల పంపిణీ గత పది సంవత్సరాల నుండి గత పాలకులు వివాహం చేసుకున్న దంపతులకు రేషన్ కార్డు ఇవ్వకపోవడం వల్ల అనేక సంక్షేమ పథకాలు ఎంతోమంది దూరమయ్యారని మన ప్రభుత్వం చెప్పిన మాట ప్రకారం నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం రేషన్ కార్డులో నూతనంగా పేర్ల నమోదు కార్యక్రమం అనేక సంక్షేమ కార్యక్రమాలు మహిళల కోసం ఈ ప్రభుత్వం చేస్తుందని అన్నారు ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలు అందరినీ అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తీ పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు బట్టు రామచంద్రయ్య కూర వెంకటేష్ పిట్టల బాలరాజ్ రవీందర్ వార్డు నాయకులు బర్రె ప్రభాకర్ గోపే బాబు నరేందర్ తోట మహేందర్ బుచ్చుల అనిల్ సంపత్ దండు నరేష్ భూషపాక రవికుమార్ బర్రె క్రాంతి బాబు గోపే రాజు పోచయ్య మాటూరి బిక్షపతి మహిళలు తదితరులు పాల్గొనడం జరిగింది. ముగ్గుల పోటీలో మొత్తం 67 మంది పాల్గొనగా ప్రథమ బహుమతి వద్దిగళ్ల చిట్టి ప్రసాద్,ద్వితీయ బహుమతి గోలి స్వాతి, తృతీయ బహుమతి జల్లం సౌమ్య అందజేయడం జరిగింది.

# వివేకానందుని అడుగుజాడల్లో నడవాలి...భాస్కర్ రెడ్డి

**కూకట్ పల్లి, జనవరి 12 (క్రైమ్ మిర్రర్) :** ప్రతి ఒక్కరు స్వామి వివేకానంద ని అడుగుజాడల్లో నడవాలని కూకట్ పల్లి సర్కిల్ వివేకానంద నగర్ డివిజన్ కు చెందిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు భాస్కర్ రెడ్డి తెలిపారు. సోమవారం వివేకానందుని జయంతిని పురస్కరించుకొని వివేకానంద నగర్ కాలనీలోని ప్రధాన రహదారిలో ఉన్న వివేకానంద స్వామి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో స్థానిక నేతలు, కాలనీ వాసులు విజయభాస్కర్ రెడ్డి, చంద్రారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, నరసయ్య, సూర్యప్రకాశ్రావు తదితరులు పాల్గొన్నారు.



# బడంగ్‌పేట్ సర్కిల్‌లో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** సఫిల్‌గూడ కట్ట మైసమ్మ దేవాలయ ప్రాంగణంలో జరిగిన హేయమైన ఘటనకు నిరసనగా, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని శంషాబాద్ జోన్ బడంగ్‌పేట్ సర్కిల్‌లో బీజేపీ నాయకులు తీవ్ర ఆగ్రహంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తూ ఆందోళన చేపట్టారు. హిందువులు అత్యంత పవిత్రంగా భావించే దేవాలయాన్ని అపవిత్రం చేసిన ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించకపోవడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పాలనలో హిందువులకు, హిందూ దేవాలయాలకు రక్షణ లేకుండా పోయిందని, చట్టసువ్యవస్థ పూర్తిగా క్షీణించిందని ఆరోపించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఇటువంటి ఘటనలు పునరావృతం కావడానికి ప్రభుత్వ నిర్లక్ష్యమే ప్రధాన కారణమని విమర్శించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైతే, ప్రజల ఆగ్రహం మరింత ఉధృతం అవుతుందని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో దేవాలయాలపై, హిందువులపై జరుగుతున్న దాడులు రోజురోజుకీ పెరుగుతున్నాయని పేర్కొంటూ, ఇలాంటి ఘటనలకు చెక్ పెట్టేందుకు ప్రత్యేక చట్టాలను వెంటనే తీసుకురావాలని ప్రభుత్వాన్ని



డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించకపోతే, కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు మరింత ఉధృతమవుతాయని బీజేపీ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ సర్కిల్ మీర్‌పేట్, జిల్లెలగూడ, ప్రశాంతిహిల్స్, బడంగ్‌పేట్, నాదర్గుల్, బాలాపూర్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర జిల్లా నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు హిందూ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# యువత స్వామి వివేకానంద స్ఫూర్తితో ముందుకెళ్లాలి

**పీఏసీ చైర్మన్, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ**

**కూకట్ పల్లి, జనవరి 12 (క్రైమ్ మిర్రర్) :** స్వామి వివేకానంద జయంతి వేడుకలు శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ కాలనీ మెయిన్ రోడ్ లో స్వామి వివేకానంద విగ్రహం దగ్గర జయంతి వేడుకలకు పీఏసీ చైర్మన్, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పాల్గొని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ స్వామి వివేకానందుని యువత ఆదర్శంగా తీసుకొని మంచి మార్గంలో నడవాలని, స్వామి వివేకానంద స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ సీనియర్ నాయకులు చంద్రకాంతరావు, సంజీవరెడ్డి పాల్గొని వివేకానందునికి పూలమాలలతో సత్కరించారు. ఈ



కార్యక్రమంలో రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి, జి ప్రసాద్, మల్లయ్య, విద్యా కల్పన, ఏకాంత గౌడ్, శ్రీధర్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పేదల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ప్రభుత్వాన్ని గద్దె దించుతాం

**రామిడి వెంకట్ రెడ్డి మేడ్చల్ జిల్లా జాగృతి అధ్యక్షులు**

**కూకట్ పల్లి, జనవరి 12 (క్రైమ్ మిర్రర్) :** గత నెలలో మేడ్చల్ లో జనం బాట లో భాగంగా పర్యటించిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేద ప్రజలకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లో జరుగుతున్న అన్యాయం పై గళం విప్పారు. పేదలకు కనీసం పెన్షన్లు, డబల్ బెడ్ రూమ్ ఇల్లను కేటాయించక పోవడం చాలా బాధాకరం. నాలుగు రోజులు మేడ్చల్ లో పర్యటించిన నేను ఏ నియోజకవర్గంలోనైనా ఎలాంటి అభివృద్ధి జరగపోవడం గమనార్హం. ఎందుకు ఇలాంటి చేతకాని హామీలు పేద ప్రజలకు చెప్పి వారి ఓట్లు దండుకుంటారు. నాకు ఎంతో మంది పేద ప్రజలు ఇక్కడ నివసిస్తున్నటువంటి వారు వినతి పత్రాలు అందజేశారు. ఆ విషయంపై వారి గోడును మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ లో పత్రాలను సమర్పిస్తారని అన్నారు. అలాగే మేడ్చల్ జిల్లా జాగృతి అధ్యక్షులు రామిడి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ జనం



బాటలో ఉన్నపుడు మేము తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు మేము ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటాం అని చెప్పామని, ఈ యొక్క పేద ప్రజలు ఎవరైతే పెన్షన్ రాణి వారు, డబల్ బెడ్ రూమ్ ఇల్లు రాణి వారి వినతి పత్రాలను జోడించి మా వినతి గా కలెక్టర్ మను చౌదరి కలిసి వారికి వినతి పత్రం సమర్పించామని అన్నారు. వారు సానుకూలంగా స్పందించి మీ యొక్క వినతి మాకు ఎంత తొరగా వీలైనంత వరకు మేము ప్రయత్నిస్తాము అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో జాగృతి యూత్ అధ్యక్షులు కోటేశ్వరరావు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలు కాపాడిన 'హీరో' కానిస్టేబుల్‌కు ఎస్పీ సత్కారం!

**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** జగిత్యాల కొత్త బస్టాండ్ చౌరస్తాలో ఘోర రోడ్డు ప్రమాదం! కిలగడ్డకు చెందిన అబ్దుల్ రెహమాన్ బైక్‌పై వచ్చి ఆటోను ఢీకొని స్పృహ కోల్పోయిన సందర్భంలో, ట్రాఫిక్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ అప్పుడే దూసుకొచ్చి ప్రాణాలు రక్షించారు!ట్రాఫిక్ డ్యూటీలో ఉన్న చంద్రశేఖర్ (హెచ్ జి 799, పీఎస్ జగిత్యాల) వెంటనే సిపిఆర్ చేసి, 108 అంబులెన్స్‌లో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యుల చేతుల్లో అప్పగించారు. ఈ మానవతా చేతకు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ స్వయంగా ముందుకొచ్చి సత్కారం చేశారు.ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశం సహా పోలీస్ శాఖ సిబ్బంది చంద్రశేఖర్‌ను అభినందించారు. "పోలీసులు కేవలం చట్టం కాపాడేవారు కాదు, మానవతా దూతలు" అని ఎస్పీ పేర్కొన్నారు.









# పిజిఆర్ సేవలు చిరస్మరణీయం

## ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

**కూకట్ పల్లి, జనవరి 12 (క్రైమ్ మిర్రర్) :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దివంగత నేత పి జనార్ధన్ రెడ్డి సేవలు చిరస్మరణీయమని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరకపూడి గాంధీ అన్నారు. సోమవారం పిజిఆర్ జయంతిని పురస్కరించుకొని కూకట్ పల్లి డివిజన్ అస్బెస్టస్ కాలనీ పాపిరెడ్డి నగర్ రోడ్ నెం.13,14 బ్లాక్.. సి లోని పీజేఆర్ విగ్రహం వద్ద పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే గాంధీ హాజరై విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడుతూ కేకును కట్ చేసి పిజిఆర్ ఆశయాలను కొనసాగించాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయినేని చంద్రకాంత్ రావు, ఏకాంత్ గౌడ్, అస్బెస్టార్స్ కాలనీ అధ్యక్షుడు నరేష్ ముదిరాజ్ తో పాటుగా జిల్లా గణేష్, పీజేఆర్ అభిమానులు, నేతలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంగం పటేల్స్ ఐటి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా డెగల సతీష్ నియామకం



**కూకట్ పల్లి, జనవరి 12 (క్రైమ్ మిర్రర్) :** మున్నూరు కాపు సంగం పటేల్స్ ఐటీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా డెగల సతీష్‌ను నియమిస్తూ, పటేల్స్ సంగం రాష్ట్ర అధ్యక్షులు డా. కొండ దేవయ్య పటేల్, సీనియర్ నాయకులు కొత్త లక్ష్మణ్ పటేల్‌లు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డెగల సతీష్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా ఐటీ రంగంలో వివిధ హోదాల్లో పనిచేస్తూ విశేష అనుభవాన్ని సంపాదించానని తెలిపారు. ప్రస్తుతం మున్నూరు కాపు సమాజానికి చెందిన అనేక మంది యువత ఐటీ ప్రొఫెషనల్స్‌గా దేశ విదేశాల్లో స్థిరపడుతున్నారని, వారందరినీ ఒక వేదికపైకి తీసుకొచ్చి సమన్వయం చేయడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. త్వరలో ఐటీ రంగంలో పనిచేస్తున్న మున్నూరు కాపు ప్రొఫెషనల్స్‌తో రాష్ట్రస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అలాగే ఇంజినీరింగ్ పూర్తి చేసిన యువతకు ఐటీ ఉద్యోగాలపై అవగాహన కల్పించేలా శిక్షణా కార్యక్రమాలు, కెరీర్ గైడెన్స్ సెషన్లు నిర్వహిస్తామని తెలిపారు. ఐటీ రంగంలో అవకాశాలు, స్కిల్ డెవలప్‌మెంట్ ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు డా. కొండ దేవయ్య పటేల్‌కు, సహకరించిన జీఎంఎ కన్వీనర్ సంగని, రజినీకాంత్ పటేల్‌కు, కొత్త లక్ష్మణ్ పటేల్‌కు డెగల సతీష్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంగం నాయకులు, ఐటీ విభాగ ప్రతినిధులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని డెగల సతీష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# కైతలాపూర్ లో నూతన సబ్ రిజిస్టర్ కార్యాలయానికి శంకుస్థాపన చేసిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





**కూకట్ పల్లి, జనవరి 12 (క్రైమ్ మిర్రర్) :** స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఆధ్వర్యంలో కూకట్ పల్లి కైతలాపూర్ లో నూతనంగా నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్టర్ కార్యాలయానికి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి హాజరయ్యారు. మంత్రికి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయడం ద్వారా ఈ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు త్వరిత గతిన సేవలు అందటంతో పాటు రిజిస్ట్రేషన్లు వేగంగా పూర్తవుతాయని పేర్కొన్నారు. ఇది స్థానిక ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందన్నారు.

# ఉచిత వాటర్ సప్లై చేయాలని వాటర్ బోర్డు అధికారికి వినతి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శంషాబాద్ జోన్ బడంగ్పేట్ సర్కిల్ మీర్పేట్ బడంగ్పేట్ కార్పొరేషన్లలో 57, 58, 59, 60, 61, 62వ డివిజన్లో ఉచిత వాటర్ సప్లై చేయాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ హెచ్ఎండబ్ల్యుఎస్ఎస్బి ఎండి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. మీర్‌పేట్ బడంగ్పేట్ కార్పొరేషన్ జిహెచ్ఎంసిలో విలీనము సందర్భంగా ఇంతకుముందు ఉన్న జిహెచ్ఎంసి వార్డుల పరిధిలో నివాసితులకు నెలకు 20,000 లీటర్ల వరకు నీటి బిల్లుల మినహాయింపు ఇస్తున్నట్టుగా ఈ డివిజన్లో కూడా వర్తింపజేయాలని మరియు పాత నీటి బిల్లులు కూడా మాఫీ చేయాలని వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగింది. ప్రజా సంక్షేమం మరియు ప్రభుత్వ విధానాల సమాన అమలును దృష్టిలో ఉంచుకుని, మా వినతిని అనుకూలంగా మరియు త్వరితగతిన పరిశీలించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ బడంగ్పేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, తులసి ముకేశ్ ముదిరాజ్,



రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శిలు ద్యాసాన్ని తిరుపతిరెడ్డి, రవి నాయక్, సిద్ధల శ్రీనివాస్, మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కోడూరు సోమేశ్వర్, మాజీ ప్రజా ప్రతినిధుల బీమ్ రాజ్, రాష్ట్ర నాయకులు చెవ్వ శ్రవణ్, నిఖిల్ సింగ్, మల్లేష్ యాదవ్, బిజెపి నాయకులు పాల్గొనడం జరిగింది.

# అన్నదానం మహాభాగ్యం కంటెస్టెడ్ కార్పొరేటర్ రంగారావు

**కూకట్ పల్లి, జనవరి 12 (క్రైమ్ మిర్రర్) :** అన్నదానం మహాభాగ్యమని ఆల్విన్ కాలనీ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ బల్గురి రంగారావు తెలిపారు. అమెరికాలోని తన మనవడి ( అజయ్ ప్రావీన రావుల తనయుడు) అర్విక్ రావు మొదటి పుట్టినరోజు పురస్కరించుకొని ద్వారకమై సేవా సమితి అనాధాశ్రమంలో నివసిస్తున్న పలువురికి అన్నదానంతో పాటుగా పండ్లు, బిస్కెట్లను అందజేశారు. పేదలకు చేతనైన సాయం అందించడం సంతృప్తి అందిస్తుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో స్వరూప రంగారావు, ప్రదీప్ రెడ్డి, సమతా రెడ్డి, ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# ప్రజాసాక్షి క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కుంభం



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** ప్రజా సమస్యలను వెలికి తీసేందుకు ప్రజా సాక్షి పత్రికముందుంటుందని స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ప్రజా సాక్షి క్యాలెండర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, మండల సర్పంచ్ కుంభం వెంకట్ పాపిరెడ్డి, బత్తిని లింగయ్య బత్తిని సహదేవ్, చెరుకు శివయ్య, సత్తిరెడ్డి, కొండూరు భాస్కర్, కొండూరుసాయి, వేములకొండ ఉప సర్పంచ్ అంబటి సాయికుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# స్వామి వివేకానందకు ఘన నివాళులు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** స్వామి వివేకానంద 163వ జయంతి సందర్భంగా జిల్లెలగూడ లోని స్వామి వివేకానంద విగ్రహం వద్ద మీర్ పేట్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్, జిల్లెలగూడ మాజీ యంపిటిసి ఎనుగుల అనిత అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేశ భక్తి చాటే విధంగా లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్ విద్యార్థులు సాంస్కృతిక కళా ప్రదర్శనలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మీర్ పేట్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, రాష్ట్ర బంజారా నాయకులు ముడావత్ దీప్ లాల్ చౌహాన్ లు విచ్చేసి స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మన్ మాజీ కార్పొరేటర్ సిద్దాల లార్డ్స్ బీరప్ప, వైస్ చైర్మన్ బెర్రు శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు సిద్దాల లావణ్య బీరప్ప, దోమల పల్లి ధనలక్ష్మి రాజ్ కుమార్, ఉయ్యాల నవీన్ గౌడ్, సిద్దాల పద్మ అంజయ్య, మాజీ టెంపుల్ డైరెక్టర్లు మేకల యాదగిరి , సుర్వి లత శేఖర్ గౌడ్, జ్ఞానేశ్వర్ చారి, జంగయ్య, కాంటెస్టెడ్ కార్పొరేటర్లు దయానంద్ ముదిరాజ్, గోపి యాదవ్, హతిరాంనాయక్, బుచ్చిరెడ్డి రవిందర్ రెడ్డి, నాయకులు సత్యం నర్సింహా, విజయ భాస్కర్ రెడ్డి, ముద్దగోని రామకృష్ణ గౌడ్, రూప్ కరన్ లు పాల్గొన్నారు.

# శాంతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు


**చౌటుప్పల్.జనవరి 12. క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మండలం, కొయ్యలగూడెం గ్రామంలో శాంతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 163 వ జయంతి ఉత్సవాలను అధ్యక్షులు నామని నరేష్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత స్వామి వివేకానంద జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడ పోటీలలో గెలుపొందిన యువకులకు వారి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కైరం కొండ స్వప్న అశోక్, ఉప సర్పంచ్ జెల్లా పవన్, శాంతి యూత్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు వడ్డేపల్లి ప్రకాష్, రవ్వ సంతోష్, పొట్టబత్తిని వాసుదేవ్, మాచర్ల సంతోష్,కర్నాటి శ్రీనివాస్ గౌడ్, గ్రామ వార్డ్ మెంబర్స్ పి సుజాత,కే గౌతమ్,పి సంజీవ్, ఏ వరలక్ష్మి,ఆర్ ఉపేందర్, ఎం నాగభూషణం, వై మంగమ్మ,వి శ్రీలత, జి అశోక్, గడ్డం నరసింహ, మాచర్ల కృష్ణ, కారం కొండ అశోక్, గుర్రం వెంకటేశం, జెల్లా పాండు, చిలువేరు రామశంకర్ ,చిలువేరు గడ్డం జయశంకర్,కమిటీ సభ్యులు వర్కాల శ్రవణ్, అల్మాస్ పేట గౌతమ్, వర్కాల ప్రదీప్, రాపోలు సోమశేఖర్,పిల్లలమర్రి సాయికుమార్, వినుకొండ విజయ్, వర్కాల సాయికుమార్, జాలూరు వినోద్, గుర్రం విక్రమ్,పుట్ట రాజేష్, గుర్రం లక్ష్మి నాథ్, సూర్య పెల్లి సుధాకర్, దువ్వాళ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# దేశ భవిష్యత్తు యువత చేతిలోనే ఉంది

**వివకానంద 164 వ జయంతి సందర్భంగా వివేకానంద విగ్రహావిష్కరించిన శ్రీశ్రీశ్రీ శంకరానంద స్వామి**

**కొట్టాల, జనవరి 12(క్రైమ్ మిర్రర్):** కొట్టాల గ్రామంలో స్వామి వివకానంద ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 164 వ వివేకానంద జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి... ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ అన్నపూర్ణేశ్వరి నిత్య అన్నప్రసాద సేవ ఆశ్రమ ట్రస్ట్ వ్యవస్థాపకులు శ్రీశ్రీశ్రీ శంకరానంద స్వామి హాజరై మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతిలోనే ఉందనీ , యువత స్వామి వివేకానంద చెప్పిన విషయాలను ఆచరించి దేశోద్ధారన కై నడుం బిగించాలని కోరారు, ఈ సందర్భంగా సర్పంచ్ కల్లెట్ల లింగయ్య మాట్లాడుతూ స్వామి వివేకానంద చెప్పిన విషయాలను ప్రతీ యువత అర్థం చేసుకొని ముందుకెళ్లాలని తెలపడం జరిగింది.. జయంతి ఉత్సవాల సందర్భంగా నామాపురం ప్రభుత్వ పాఠశాలలో వెళ్లే నామపురం కొట్టాల ఇందుర్తి మేటి చందాపురం విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాసం , నృత్యం, రంగోలి ,చైర్ గేమ్ లో నిర్వహించి గెలుపొందిన వారికి ముఖ్య అతిథి, ప్రజా ప్రతినిధులచే బహుమానాలు మరియు స్వామి వివేకానంద జీవిత సందేశం బుక్కులు అందజేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మేతరి యాదయ్య, మాజీ సర్పంచ్ గంట కృష్ణ, కొట్టాల ఉపసర్పంచ్ జనగాం నరసమ్మ,వార్డు నెంబర్ కొలుగూరి ప్రవీణ్, ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి కన్వీనర్ కంచుకట్ల సుభాష్ , నామాపురం సర్పంచ్ భీమనపల్లి రాములు, మేటి చందాపురం సర్పంచ్ పాదం రవి, ఉపసర్పంచ్ వేణుగోపాల్ రెడ్డి కొట్టాల వివేకానంద ఉత్సవ కమిటీ సభ్యులు కల్లెట్ల యాదయ్య,



కల్లెట్ల అరుణ్ సాగర్,కొలుగూరి ప్రశాంత్, గంట శ్రీను,గంట రవి, కక్కునూరి మనోహర్, కల్లెట్ల అంజన్ కుమార్, కొలుగూరి కరుణాకర్, కల్లెట్ల శివశంకర్, కొలుగూరి మురళి, కొలుగూరి సంతోష్, నేర్లకంటి శివకుమార్, గంట బన్నీ,కక్కునూరి మినేష్,కక్కునూరి రాకేష్, కల్లెట్ల చందు,గంట వెంకటేష్ ,ఉబ్బు శ్రీకాంత్ ,పాఠశాల ఉపాధ్యాయులు పురుషోత్తం రాజు, రామకృష్ణ గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ జయంతి ఉత్సవానికి సహస్ర వేదిక్ సేవా సమితి మిత్రులైన పగిడిమర్రి కార్తీక్, మేకని రాఘవేంద్ర, కాజన శ్రీనాథ్,ఏలే వెంకటేష్, బొడిగ వెంకటేష్, పుత్తూరు వినోద్ లు కలిసి 6000 రూపాయలు కాంట్రిబ్యూషన్ చేయడం జరిగింది

# రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ లూటీ, పోలీసుల లాఠీ రాజ్యం నడుస్తుంది

**కోదాడ జనవరి 12 క్రైమ్ మిర్రర్ :** కోదాడ : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ లూటీ రాజ్యం పోలీసుల లాఠీ రాజ్యం నడుస్తోందని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. ఇటీవల జరిగిన దాదుల సంస్థ ఎన్నికల్లో కోదాడ మండలంలో టిఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని గెలుపొందిన గ్రామపంచాయతీ కార్యవర్గ సభ్యులను సన్మానించి మాట్లాడారు. రాష్ట్రంలో అమలు గాని అమలు కానీ హామీలతో అధికారుల కి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రెండు ఏళ్ళు గడుస్తున్న హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే రాష్ట్రం సుభిక్షంగా ఉందని ప్రజల భావిస్తున్నారన్నారు. ఎన్నిక ఏదైనా బిఆర్ఎస్ జండా ఎగరడం ఖాయం అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులు మళ్లీ అధికారంలోకి రావడం కష్టమని గ్రహించి కోట్ల రూపాయల దోపిడీకి తెగబడుతున్నారని సమస్యలపై ప్రశ్నించిన వారిపై పోలీసుల లాఠీలతో సమాధానం చెప్పిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని కాపుగల్లు గ్రామ ప్రజలు అత్యంత చైతన్యవంతులని ఎన్నికల సమయంలో తమ ఓటును వృధా కాకుండా సద్వినియోగం చేసుకొని మంచి నాయకుడిని గ్రామ సర్పంచిగా గెలిపించుకున్నారన్నారు. గాలి మోటార్లలో తిరుగుతూ సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉందని గొప్పలు చెప్పుకునే మొత్తం



దంపతులకు కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గాల సమస్యలపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. స్థానిక సంస్థల ఫలితాలలో బిఆర్ఎస్ పార్టీ ఆదరణను చూసి రాష్ట్ర ప్రభుత్వం భయపడి ఎంపీటీసీ జడ్పిటిసి సహకార సంఘాల ఎన్నికల నిర్వహించకుండా పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ ఎన్నిక నిర్వహిస్తున్నారని ఎద్దేవా చేశారు. హామీలు అమలు చేయని కాంగ్రెస్ పార్టీ మాటల ప్రభుత్వమని గత 15లుగా నిండు వర్గాలను ఆదుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిన టిఆర్ఎస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వమని కొనియాడారు. రాజకీయ జీవితంలో గెలుపు ఓటములు సహజమని ఓటమికి కృంగిపోద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు శ్రీకాంత్, మాజీ ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి, కాపుగల్లు గ్రామ సర్పంచ్ దొంతగాని అప్పారావు ఎర్లపల్లి వెంకటేశ్వర్లు, గంటా శ్రీనివాసరావు దొంగల లక్ష్మీనారాయణ బ్రహ్మం చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు

# సిపిఐ ఖమ్మం బహిరంగ సభను జయప్రదం చేయండి

**మునుగోడు క్రైమ్ మిర్రర్:** సిపిఐ 100 వసంతాల ముగింపు బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తీర్పారి వెంకటేశ్వర్లు బోలుగు నరసింహులు పిలుపునిచ్చారు . సిపిఐ కార్యాలయంలో బహిరంగ సభ వాల్ పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు.100 సంవత్సరాలుగా దేశంలోని పేద ప్రజల కార్మికుల కర్షకుల యువజన విద్యార్థి సమస్యలపై నిరంతరం పోరాటాలు సాగించిన చరిత్ర సిపిఐ ది అని కొనియాడారు .నేటి పాలక పార్టీలు అవకాశవాద రాజకీయాలను అవలంబిస్తూ ప్రజలను ఓటు యంత్రాలుగా మార్చాలని ఆరోపించారు సంక్షేమాన్ని ఎరచూపుతూ కార్పోరేట్ వర్గాలకు కొమ్ముకాస్తున్నారని




విమర్శించారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు సురిగి చలపతి ,బి లాలు, కట్కూరి లింగస్వామి, గోపగోని ఉదయ్, దామ్ వెంకన్న ,బక్క కిరణ్ తదితరులు పాల్గొన్నారు




# భరతనాట్యానికి చేసిన కృషికి గాను నాట్యగురు తిరుపతిస్వామికి 'సేవారత్న' 2026 పురస్కారం .

**కోదాడ, జనవరి 12 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ : అంతర్జాతీయ కర్నాటిక్ సంగీతం అండ్ డ్యాన్స్ అసోసియేషన్, గొప్ప ప్రతిష్ఠతో, శాస్త్రీయ రంగంలో సేవలందిస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి, ఈసారి ఈ అవార్డుకు నాట్యగురు తిరుపతిస్వామిని ఎంపిక చేసింది, తిరుపతిస్వామి మార్గదర్శకత్వంలో శ్రీ తన్వి నటరాజ్ నృత్య పాఠశాల నిర్వహణ ద్వారా, భరతనాట్యంలో ఇప్పటివరకు పద్దెనిమిది ప్రపంచ రికార్డులు సాధించారు, పదుల సంఖ్యలో విద్యార్థులు ఈ రికార్డులను సాధించారు. ప్రపంచ కార్యక్రమాల ద్వారా శాస్త్రీయ కళలను ప్రోత్సహించడంలో అంకితభావంతో కూడిన సేవ, సాంస్కృతిక నాయకత్వం,తిరుగులేని మద్దతుకు గుర్తింపుగా తిరుపతిస్వామి భరతనాట్యానికి చేసిన సేవలకు గాను ఈ అవార్డు ఇవ్వనున్నట్లు తెలియజేశారు. ఈ అంతర్జాతీయ అవార్డు మన నాట్యగురువు తిరుపతిస్వామికి రావడం పట్ల నృత్య విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

# కమాన్‌పూర్ మండలంలో సీఎం కప్--2025--26 క్రీడా వేడుకలకు ఘనంగా శ్రీకారం చుట్టాలు ఎంపీడీవో ప్రియాంక.

**పెద్దపెల్లి జిల్లా కమాన్పూర్ క్రైమ్ మిర్రర్ జనవరి 13 న్యూస్ :** ఈ సందర్భంగా నిర్వహించిన టార్చ్ లైట్ ర్యాలీతో క్రీడా పోటీలకు అధికారికంగా ఆహ్వానం పలికారు. జనవరి 17 నుంచి 22 వరకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్, యోగా విభాగాల్లో ఉత్సాహంగా పోటీలు జరగనున్నాయి. ఎంపీడీవో ప్రియాంక మాట్లాడుతూ, ఈ పోటీల్లో పాల్గొనాలనుకునే క్రీడాకారులు సీఎం కప్ అధికారిక వెబ్‌సైట్, మీ సేవ కేంద్రాలు లేదా ఆన్‌లైన్ సెంటర్ల ద్వారా తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఫోటో, ఆధార్ కార్డు, వయస్సు ధృవపత్రం అప్లోడ్ చేయడం తప్పనిసరి అని తెలిపారు. రిజిస్ట్రేషన్ లేకుండా పోటీల్లో పాల్గొనే అవకాశం లేదని స్పష్టం చేశారు. ఈ టార్చ్ ర్యాలీలో జిల్లా యువజన, క్రీడల అధికారి ఏ. సురేష్, పీఈటీ సంఘాల ప్రతినిధులు వి. సురేందర్, దాసరి రమేష్, షఫియుద్దీన్, బి. వాసు, బి. సత్యనారాయణతో పాటు ప్రణయ్ కుమార్, ఎన్. శ్రీనివాస్, శివ, మధుకర్, పీడీలు, పీఈటీలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ క్రీడా సంబరం యువతలో ప్రతిభను వెలికి తీయనుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.



# నారాయణగూడా పద్మశాలి భవన్, రాజ్‌మొహల్లాలో మెగా జాబ్ మేళా ఘనంగా నిర్వహణ

**నారాయణగూడా, జనవరి 12(క్రైమ్ మిర్రర్):** నారాయణగూడా పద్మశాలి భవన్, రాజ్‌మొహల్లా లో అఖిల భారత పద్మశాలి సంఘం, నేతన్న యాత్ర కమిటీ మరియు అఖిల భారత పద్మశాలి సంఘం రాజకీయ విభాగం ఆధ్వర్యంలో బొల్లా శివశంకర్ నేతృత్వంలో, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సమతా ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా విజయవంతంగా నిర్వహించబడింది. ఈ జాబ్ మేళాకు సుమారు 800 మంది నిరుద్యోగ యువత హాజరయ్యారు. ఈ జాబ్ మేళాలో టెక్ మహీంద్రా, జెన్‌ప్యాక్ట్ వంటి సాఫ్ట్‌వేర్ కంపెనీలు, బ్యాంకులు, ప్రముఖ ఔషధ కంపెనీలు, నగరంలోని ప్రముఖ ఆసుపత్రులు మరియు వివిధ రంగాలకు చెందిన సుమారు 50 కంపెనీలు పాల్గొని ఉద్యోగ ఎంపికలు నిర్వహించాయి. ఈ సందర్భంగా మాట్లాడిన బొల్లా శివశంకర్ త్వరలోనే తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాల్లో, మహారాష్ట్రలో సోలాపూర్, అలాగే ఆంధ్రప్రదేశ్‌లో విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి పట్టణాలలో కూడా ఇలాంటి జాబ్ మేళాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాలో సుమారు 100 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు వారి తల్లితండ్రులు సంతోషం తెలియజేశారు, ఈ కార్యక్రమానికి కందగట్ల స్వామి, అఖిల



భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షులు గడ్డం జగన్నాథం, గుండు ప్రభాకర్ , వానపల్లి వెంకటరావు , కొక్కుల దేవేందర్ ,వనం విశ్వనాథం , చిల్వేరు పురుషోత్తం ,తిలక్ ,జైరాజు ,కటకం రాము మహిళా ప్రముఖులు వనం దుష్యంతుల ,పొరండ్ల శారద,నేతన్న యాత్ర టీమ్ సభ్యులు అరుణ పి,సంతోషి కొండబట్టిని,అమరావతి,కీర్తన,రేఖ ,స్వప్న విజయవంతంగా నిర్వహించడంలో విశేషంగా సహకరించారు.

# కమాన్‌పూర్‌లో ఘనంగా జాతీయ యువజన దినోత్సవ వేడుకలు

**పెద్దపెల్లి జిల్లాకమాన్‌పూర్ క్రైమ్ మిర్రర్,జనవరి 12: న్యూస్:** కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణం సోమవారం యువత ఉత్సాహంతో కిటకిటలాడింది. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని విశ్వ విజ్ఞాన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సంస్థ వ్యవస్థాపకుడు మల్లారపు అరుణ్ కుమార్ ముందుండి నడిపించారు. గత పదేళ్లుగా నిరంతరంగా ఈ వేడుకలను నిర్వహించడం ఈ సంస్థ ప్రత్యేకతగా నిలుస్తోంది. దేశ గౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన స్వామి వివేకానంద జీవితం, ఆయన ఆలోచనలు యువతకు ఇప్పటికీ మార్గదర్శకంగా నిలుస్తున్నాయని వక్తలు పేర్కొన్నారు. చిన్న వయసులోనే దేశసేవకు అంకితమైన ఆయన, యువతలో ఆత్మవిశ్వాసం, దేశభక్తిని నింపిన మహోన్నత వ్యక్తిత్వమని కొనియాడారు. యువతి, యువకులు తమ జీవిత లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకుని సమాజానికి సేవ చేయాలని ఆయన సందేశం ఈరోజు మరింత ప్రాసంగికమని అభిప్రాయపడ్డారు. యువతలో సేవాభావం, కర్తవ్యనిష్ఠ పెంపొందించడమే లక్ష్యంగా విశ్వవిజ్ఞాన్ వెల్ఫేర్ సొసైటీ పనిచేస్తోందని సంస్థ వ్యవస్థాపకుడు మల్లారపు అరుణ్ కుమార్ తెలిపారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాలకు బానిసలైన వారికి సొసైటీ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ అందిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కమాన్‌పూర్ గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ



గౌడ్‌తో పాటు,ముఖ్య వక్తగా జంగపల్లి రాజేష్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మచ్చగిరి రాము, బి.ఆర్.ఎస్. మండల కన్వీనర్ తాటికొండ శంకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడప కృష్ణమూర్తి, బిజెపి సీనియర్ నాయకులు మట్ట శంకర్, ఇరుగురాల పోశం, జంగపల్లి అజయ్, బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు గుర్రం లక్ష్మిమల్లు, బిసి సంఘం జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్, నాయకులు అనవేన లక్ష్మి రాజాం, జంగపల్లి పెద్ద శ్రీనివాస్, జంగపల్లి సతీష్,కొమ్ము శ్రీనివాస్, చిప్పకుర్తి సతీష్, వార్డు మెంబర్లు మెరుగు కుమార్, గుంజపడుగు నవీన్, పంజా సాయిరాం, తూటి రాజ్ కుమార్, పచ్చునురి రాజు తో పాటు మాల్యాల కుమార్,జుల నాగరాజు, మల్యాల మహేష్, కంపెల్లి స్వరాజ్, జంగపల్లి చిన్న శ్రీనివాస్,మోర ప్రశాంత్, కమ్మగోని అనిల్, జంగపల్లి సారయ్య, రణవేన రమేష్, గన్నెవరపు నర్సన్న, సాగర్ల నరేష్ కుమార్, జంగపల్లి రవి, ఈదునూరి నాగరాజు,తుండ్ల ఐలయ్య తదితరులు పాల్గొని స్వామి వివేకానంద చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు.

# సిపిఐ ఖమ్మం బహిరంగ సభను జయప్రదం చేయండి

**మునుగోడు క్రైమ్ మిర్రర్:** సిపిఐ 100 వసంతాల ముగింపు బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తీర్పారి వెంకటేశ్వర్లు బోలుగు నరసింహులు పిలుపునిచ్చారు . సిపిఐ కార్యాలయంలో బహిరంగ సభ వాల్ పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. 100 సంవత్సరాలుగా దేశంలోని పేద ప్రజల కార్మికుల కర్షకుల యువజన విద్యార్థి సమస్యలపై నిరంతరం పోరాటాలు సాగించిన చరిత్ర సిపిఐ ది అని కొనియాడారు .నేటి పాలక పార్టీలు అవకాశవాద రాజకీయాలను అవలంబిస్తూ ప్రజలను ఓటు యంత్రాలుగా మార్చాలని ఆరోపించారు సంక్షేమాన్ని ఎరచూపుతూ కార్పోరేట్ వర్గాలకు కొమ్ముకాస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు సురిగి చలపతి ,బి లాలు, కట్కూరి లింగస్వామి, గోపగోని ఉదయ్, దామ్ వెంకన్న ,బక్క కిరణ్ తదితరులు పాల్గొన్నారు




# రామగుండం పోలీస్ కమిషనరేట్ రామగుండం కమిషనరేట్‌లో పేకాట, కోడిపందాలపై పటిష్ట నిఘా

**పెద్దపల్లి జిల్లా రామగుండం కమిషనరేట్ క్రైమ్.మిర్రర్ జనవరి 13 న్యూస్ :** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి,మంచిర్యాల జోన్‌లలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ పరిధుల్లో పేకాట,కోడిపందాలు, ఇతర చట్టవ్యతిరేక మరియు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు కమిషనరేట్ వ్యాప్తంగా ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఆకస్మిక వాహన తనిఖీలు, నాకాబందీలు నిర్వహించడంతో పాటు జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో గుర్తించిన కీలక ప్రదేశాలలో సమాచార వ్యవస్థను మరింత బలోపేతం చేసినట్లు తెలిపారు. అదేవిధంగా కమిషనరేట్ సరిహద్దు జిల్లాలు మరియు ఇతర రాష్ట్రాల్లోని పోలీస్ స్టేషన్‌లతో సమన్వయం ఏర్పాటుచేసి సంయుక్తంగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. పేకాట,కోడిపందాలు లేదా ఇతర అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100అబశ్రీశ్రీకు సమాచారం అందించాలని ప్రజలను ఆయన కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు.

# విద్యార్థులు మెరుగైన వసతులతో విద్యను అభ్యసించాలి

**-ఇ.ఎల్.వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్**

**చౌటుప్పల్.జనవరి 12. క్రైమ్ మిర్రర్ :** విద్యార్థులు మెరుగైన వసతులతో విద్యను అభ్యసించాలన్నదే తమ సంకల్పమని ఇ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ ఇరగదిండ్ల భాస్కర్ అన్నారు. మండల పరిధిలోని జై కేసారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సరైన వంటగది సౌకర్యం లేక విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను ఉపసర్పంచ్ బోదాసు వెంకటేష్ స్వాతి ఇ ఎల్ వి భాస్కర్ దృష్టికి తీసుకెళ్లారు. కాగా స్పందించిన ఇ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ సోమవారం పాఠశాల ఆవరణలో వంటగది నిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు పౌష్టికాహారం ఎంత ముఖ్యమో, అది తయారయ్యే వాతావరణం కూడా అంతే ఆరోగ్యకరంగా ఉండాలన్నారు. సామాజిక బాధ్యతగా మా ఫౌండేషన్ తరపున ఈ నిర్మాణాన్ని చేపడుతున్నామని తెలిపారు. ఉపసర్పంచ్ బోదాసు స్వాతి వెంకటేష్ మాట్లాడుతూ.. పాఠశాలలో వంటగది లేని విషయాన్ని తెలియజేయగానే, రూపాయి ఖర్చు లేకుండా తామే నిర్మిస్తామని ఇ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సమిరెడ్డి భారతమ్మ జనార్దన్ రెడ్డి, ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్, పంచాయతీ కార్యదర్శి దశరథ నాయక్,పాలమాకుల రాకేష్, భీమిడి సందీప్, బోదాసు నరేష్, బండమీది యాదగిరి, బోదాసు నరసింహ, వనం విజయ్ కుమార్, మాధగోని యాదయ్య,దొడ్డి గణేష్, తుపాకుల సాయి ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

